తెలుగుకళా సమితి (న్యూజెర్సీ) వారి 1986 మినీ కథల పోటీలో రు.250/-లు బహుమతి పొందిన కథ

# చేటపెయ్య

ఆ ఇంట్లో ఇందాకనే ఓ ప్రాణి కన్ను మూసింది. 'అయ్యోపాపం!' అంటూ పెదాల చివర్నించి అనేసినవాళ్ళే తప్ప, ఆ ప్రాణి గురించి మనస్ఫూర్తిగా బాధపడిన వాళ్ళెవరూ లేరు-ఒక్క అచ్యుతరామయ్య



గారు తప్ప. ఆయన బాధకు ఒకటికాదు, రెండు కారణాలున్నాయి.

* * *

అచ్యుతరామయ్యగారు అంబాజీపేట సంతలో ఆ మేలురకం గేదెను కొని నాలుగు సంవత్సరాలవుతోంది. కొనుక్కొచ్చిన కొత్తలో అది రెండుపూటలా రెండు శేర్లు పాలిచ్చేది. తర్వాత క్రమేపీ పాలు తగ్గి, వొట్టిపోయింది. పంచాయితీబోర్డు పక్కనే వున్న 'కృత్రిమ పశు గర్భోత్పత్తి కేంద్రం' కు పంపితే అది మాలుకట్టి ఆ పైన కోడెదూడను కంది. కానీ ఏం లాభం? పుట్టిన దూడ నాల్రోజులకే చచ్చిపోతే, ఆ గేదె ఇంక పాలుచేపకుండా ఎవరికీ ఇవ్వకుండా ప్రాణంమీదకు తెచ్చుకుంది. మందు, మాకు వాడి దానికి నయం అయ్యేసరికి మూడు నెలలు పట్టింది. కళాకళల్తో ఓ పూట పాలిచ్చి, మరో పూట తన్నేసేది. అచ్చంగా దాన్నే నమ్ముకోలేక పాలవాడిని, వాడు పోసే నీళ్ళనీ నమ్ముకోవల్సి వచ్చేది.

పరే, ఇప్పుడు మళ్ళీ మాలుకొచ్చింది కదా అనుకుంటే-ఏదో సామెత చెప్పినట్టు ఇప్పుడూ ఇలాగే అయింది. మళ్ళీ దానికి ప్రాణంమీదకు వస్తుందేమోనని అచ్యుతరామయ్యగారికో బాధ. అంతేకాదు-చిన్నమ్మాయి ఎడపిల్లాడితోసహా పురిటికొచ్చి కనడానికి సిద్ధంగా వుంది. ఆ పిల్లాడికే కాదు, మంచంలో వున్న తన రోగిష్టి భార్యక్కూడా పాలు చాలా అవసరం. ఇది కూడా ఆయన బాధకు కారణమే.

* * *

''ఒరేయ్ మన్యం! సాయంత్రం వచ్చే టపుడు ఓ చేటపెయ్య తయారుచేసి తీసుకురారా, లేకపోతే ఇది ప్రేణం మీదకు తెచ్చుకునేలావుంది'' అన్నారు అచ్యుతరామయ్య గారు సేద్యగాడ్ని పిలిచి. ఆయన సలహా తు.చ. తప్పకుండా పాటించి, సాయంకాలం వచ్చే టపుడు ఎండుగడ్డితో తయారుచేసిన దూడ బొమ్మను తీసుకొచ్చాడు మన్యం— ''ఇదుగో బాబూ, చేటపెయ్య'' అంటూ. ''అది పట్టికెళ్ళి ఆ గేదెపక్కన పెట్టి,

కొంపెల్ల విశ్వం




షాలేమన్నా చేపుతుందేమోచూడు'' అన్నారాయన.

వాడు ఆయన సలహా అక్షరాలా పాటించాడు. క్రితంసారి జరిగిందంతా గుర్తుచేసుకుని ఆరోగ్యం పాడయిపోతుందని భయపడి పోయిందో, లేక నిజంగానే గడ్డిదూడను తన రక్తం పంచుకుపుట్టిన పెయ్యదూడని నమ్మిందో తెలీదుకానీ, ఆట్టే మారాం చేయకుండా గేదె పాలిచ్చేసింది. ఆ వేళకాదు, ఆ మర్నాడు, మర్నాటికి మర్నాడూ కూడా.

అచ్యుతరామయ్యగారు తృప్తిగా నిట్టూర్చారు. కానీ ఆయన కొంపమీదకు మరో ఉపద్రవం ముంచుకొచ్చింది—ఆయన చిన్నమ్మాయి ప్రసవించింది. పుట్టిన ఆడపిల్ల దక్కలేదు. అచ్యుతరామయ్యగారి గుండెల్నిండా గుబులు, ఏదో అశాంతి!

అచ్యుతరామయ్యగారి చిన్నమ్మాయికి బిడ్డ దక్కలేదుకానీ బిడ్డకోసం ఉత్పత్తి అయిన పాలు అధికంగానే వున్నాయి. వాటిని తగ్గించడానికి, తీసివేయడానికి ఎన్నోమందులు వాడాల్సివస్తోంది.

'గేదూడ చచ్చిపోతే చేటపెయ్యని తయారు చేసి గేదెపాలన్నీ పిండుకున్నాం. పుట్టిన మనవరాలు చచ్చిపోతే, నా కూతురు దగ్గిరున్న పాలు వృధా అయిపోవడం ఎందుకు? మన్యంగాడి పెళ్ళాం బిడ్డని కని చనిపోయింది కదా! ఆ బిడ్డకు స్తన్య పానం ఇవ్వకూడదూ! ఆ బిడ్డకు తల్లి పాలూ దొరుకుతాయి. ఈ తల్లికి పాలు తాగే బిడ్డా దొరుకుతుంది' అంటూ గొణుక్కున్నారాయన. ●




నిశ్శబ్దంగా మీకోసం పనిచేస్తున్నవి
–సి పి సి ప్రీమియర్ పంపుసెట్లు

సి పి సి ప్రీమియర్ గృహోపయోగ పంపుసెట్లు పని చెయ్యడంలో అధిక పొదుపు చేసేవి. అత్యంత బలిష్ఠమైనవి. ఏళ్ల తరబడి ఇబ్బంది కలిగించని సేవకు హామీ ఇచ్చేవి.

30 ఏళ్లనుండి ప్రీమియర్ పంపుసెట్లను తయారుచేస్తూ వున్న సి పి సి వారిచే ఇవి తయారుచేయబడుతున్నవి.

సి పి సి ప్రీమియర్ గృహోపయోగ పంపుసెట్లు 1/8 హెచ్.పి. నుండి 2 హెచ్.పి. వరకు గల సైజులలో లభ్యం.

సి పి సి ప్రీమియర్ పంపుసెట్లు యీ కంపెనీ బ్రాంచీలలోను, డీలర్ల మూలంగాను, అన్నిచోట్లా లభ్యమౌతున్నవి. పంపుసెట్లు కొన్న తరువాత మీకు అవసరమైన సర్వీసు సౌకర్యాలు వారే చేయగలరు.



సిపిసి (పి) లిట్
కొయంబత్తూర్ 641 030

సిపిసి ప్రీమియర్
మీ కుడిచేయి వలె విశ్వసించతగినది

OBM-23 TG